ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కన్నడిగుల రక్షణకు చర్యలు తీసుకోండి: సీఎం ఆదేశం

బెంగళూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో హింసాకాండ కొనసాగుతున్న వేళ ఆ దేశంలో చిక్కుకున్న కన్నడిగుల రక్షణ చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ శాలిని రజనీశ్‌ను సీఎం సిద్దరామయ్య ఆదేశించారు. కర్ణాటకకు చెందిన 39మంది కన్నడిగులు ఖాట్మండు విమానాశ్రయంలో చిక్కుకున్నారు. విమానాల రాకపోకలు నిలిచిపోవడంతో వారు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఈమేరకు కన్నడిగులందరినీ తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో చీఫ్ సెక్రటరీ ఢిల్లీలోని విదేశీ వ్యవహారాలశాఖ ముఖ్య అధికారులతో బుధవారం చర్చలు జరిపారు.



కాశీనాథ ఆలయంలో పూజలు



శోభాయాత్రలో విజయేంద్ర తదితరులు

ప్రశాంతంగా గణేశ శోభాయాత్ర

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండ్యజిల్లా మద్దూరులో గణేశ శోభాయాత్ర ప్రశాంతంగా సాగింది. ఆదివారం గణేశ నిమజ్జన ఊరేగింపులో అల్లర్లు జరిగిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా మద్దూరులో బంద్ వాతావరణం కొనసాగుతోంది. భారీ పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు మద్దూరు పట్టణంలోని కాశీనాథ ఆలయం నుంచి విగ్రహాల ఊరేగింపు ప్రారంభమైంది. మద్దూరులో 18 విగ్రహాలతోపాటు సమీప ప్రాంతాలనుంచి మరో 10 విగ్రహాలు శోభాయాత్రలో భాగస్వామ్యం అయ్యాయి. సుమారు 3 కిలోమీటర్ల మేర శోభాయాత్ర సాగగా, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. శింషానదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర, ప్రతిపక్షనేతలు అశోక్, చలవాది నారాయణస్వామి, మైసూరు ఎంపీ యదువీర్, ఎమ్మెల్యేలు చన్నబసప్ప, సీటీ రవి, పుట్టరాజు, అశ్వత్థనారాయణ, సుమలత, మాజీ ఎమ్మెల్యే ప్రీతంగౌడ, తమ్మణ్ణ, సురేశ్‌గౌడ తదితరులు పాల్గొన్నారు. వినాయక విగ్రహాలకు పూజలు చేసిన సందర్భంలో విజయేంద్ర మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం గణేశ ఉత్సవాలు జరుపుకోకుండా అడ్డుకునేలాంటి తీరు సరికాదన్నారు. ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు మా బ్రదర్స్ అంటారని, ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ ప్రశ్నించారు.

ఆరు నెలల్లో ప్రధాని మార్పు

● కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్



బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆరు నెలల్లో ప్రధాని మార్పు జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్‌లాడ్ అన్నారు. మార్పు జరిగినప్పుడు 'ఆ విషయాన్ని మీరే ముందు చెప్పారు..' అని మీడియా ప్రతినిధులు తనతో అంటారని అన్నారు. కోలారులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌కు నీరు ఇచ్చేది లేదని, వారితో సంబంధాలు కొనసాగించబోమని, సినిమాలు కూడా వద్దని అనేవారు క్రికెట్ ఆడేందుకు మాత్రం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. హిందూ-ముస్లిం గొడవలు మినహా బీజేపీకి మరో పనిలేదని విమర్శించారు. పదే పదే హిందుత్వ అనేవారు కులాంతర వివాహాలు జరపాలని డిమాండ్ చేశారు. బీజేపీ ముఖ్యులు పేదలకు తమ ఆస్తులను ఇవ్వాలని సవాలు విసిరారు. మద్దూరులో జరిగిన రాళ్ల దాడిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గుడులు కట్టించింది తామేనని, బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు. వచ్చే జన్మలో ముస్లింగా పుడతానని భద్రావతి కాంగ్రెస్ ఎమ్మెల్యే సంగమేశ్ అన్నందుకు విమర్శిస్తున్నవారు.. గతంలో దేవెగౌడ ఇలాంటి వ్యాఖ్యలే చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. దేశంలో ప్రస్తుతం కర్ణాటక మోడల్ పాలన సాగుతోందని, గుజరాత్ మోడల్ లేదని అన్నారు. దేశంలో కర్ణాటక రాష్ట్రం ఆర్థికంగా నంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. గ్యారెంటీలకు ఏడాదికి రూ.60 వేల కోట్లు, అభివృద్ధికి రూ.83 వేల కోట్లు కేటాయించామని అన్నారు.

అటవీ అధికారులను బోనులో బంధించిన గ్రామస్థులు



అధికారులను బోనులో నిర్బంధించిన గ్రామస్థులు

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చామరాజనగర జిల్లా గుండ్లుపేట తాలూకా పరిధిలో పులుల దాడులతో నిత్యం ఇబ్బంది పడుతున్నామని అటవీశాఖ అధికారులపై గ్రామస్థులు మండిపడ్డారు. బండీపుర జాతీయ ఉద్యానవనం పులులు అభయారణ్యం సమీపంలోని బొమ్మలాపుర గ్రామస్థులు 12మంది అటవీశాఖ అధికారులను బోనులో బంధించి నిరసన తెలిపారు. ఇటీవల పులులు, చిరుతలు నిరంతరంగా దాడులు చేస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన గంగప్ప భూమిలో బోను అమర్చారు. ఆ తర్వాత అధికారులు అటువైపు ఎవరూ రాలేదు. దీంతో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు మంగళవారం తీవ్రస్థాయిలో నిరసన తెలిపారు. అధికారులు గ్రామానికి వచ్చిన సమయంలో వారందరినీ బోనులో బంధించారు. విషయం తెలుసుకున్న గుండ్లుపేట బండీపుర ఏసీఎఫ్‌లు సురేశ్, నవీన్‌కుమార్, డీఆర్‌ఎఫ్‌ఓ శివకుమార్ గ్రామానికి చేరుకుని గ్రామస్థులతో చర్చించారు. కూంబింగ్ కొనసాగిస్తామని భరోసా ఇవ్వడంతో బోనునుంచి వారికి విముక్తి కల్పించారు.

అభివృద్ధి ప్రాధికారలు..

అవినీతి మయం..!

● నగర ప్రాంతాల ప్రగతి కోసం ఏర్పాటు

● అధికారుల ఇష్టారాజ్యం

● నెరవేరని ప్రభుత్వ లక్ష్యం



బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నగరాలు, మహానగరాలలో ఎప్పటికప్పుడు అభివృద్ధి చేపట్టాలని, అందుకోసం రాజధాని కేంద్రం లేదా జిల్లా కేంద్రాలనుంచి తరచూ అనుమతులు తీసుకోవడం సాధ్యం కాదని ప్రతి నగరానికి ప్రత్యేక అభివృద్ధి ప్రాధికారను ఏర్పాటు చేశారు. మహానగర పాలికెలు ఉన్న ప్రతిచోటా ప్రత్యేక ప్రాధికారలు కొనసాగుతున్నాయి. శాశ్వత ఇళ్లు నిర్మించడం, రోడ్లు, మౌలిక సదుపాయాల కోసం ప్రాధికారలు ప్రత్యేకంగా పనిచేస్తాయి. ప్రాధికారలకు తాగునీరు, రెవెన్యూ, పారిశుధ్యం వంటి విభాగాలు వీరి పరిధిలో ఉండవు. దీంతో ప్రాధికారలకు కేవలం కొన్ని అభివృద్ధి పనులు మాత్రమే చేపట్టాల్సి ఉంటుంది. దీంతో మౌలిక సదుపాయాలను వేగవంతంగా అమలు చేసేందుకు వీలుంటుందనే దీనిని ఏర్పాటు చేశారు. అయితే రాజకీయ ప్రవేశం ప్రాధికారలలో తీవ్రమై అవినీతికి అడ్డాగా మారాయి.



ముడా కార్యాలయం

● మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార (ముడా) మాత్రమే కాకుండా బెంగళూరు నగరాభివృద్ధి ప్రాధికారతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాధికారల కార్యవైఖరి అవినీతివైపే వెళ్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార ద్వారా సీఎం సిద్దరామయ్య భార్య పార్వతికి చెందిన భూములు స్వాధీనం చేసుకున్నందుకు పరిహారంగా అభివృద్ధి చెందిన లే అవుట్‌లలో 14 ఇంటి స్థలాలు మంజూరు చేశారు. ఇంటి స్థలాల మంజూరు విషయమై ఆర్‌టీఐ కార్యకర్తల పోరాటం జాతీయస్థాయిలో చర్చకు కారణమైంది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ అంశం కుదిపేసింది. ఇది కేవలం బయటపడిన అంశమైతే మిగిలిన ప్రాధికారలలోనూ అక్రమాలు, అవినీతి తీవ్రమైందనే విమర్శలు ఉన్నాయి.

● నగరాల పరిధిలో అభివృద్ధి కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారంగా ఇంటి స్థలాలను కేటాయించే విధానానికి స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని డాక్టర్ అరుణాచలంనకు వ్యతిరేకంగా బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ (బీడీఏ) వివాదంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా మార్గదర్శకాలను మార్చుకోవాల్సి ఉండేది. మైసూరు అభివృద్ధి ప్రాధికార (ముడా) ఇంటిస్థలాల వివాదం బహిరంగమైనప్పుడు న్యాయమూర్తి జస్టిస్ దేశాయ్‌ను విచారణ కమిషన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కేవలం మైసూరు కాకుండా అన్ని నగర పాలికెలకు అనుబంధంగా ఉండే అభివృద్ధి ప్రాధికారలకు సర్వే చేశారు. ఇటీవల సమర్పించిన నివేదికలో ప్రాధికారలో కొనసాగుతున్న పలు లోపాలను ఎత్తిచూపారు. రెవెన్యూశాఖ తరహాలో బీట్ యాప్, భూ సురక్షణా టెక్నాలజీని వినియోగించాలని ప్రాధికారలోని అన్ని రికార్డులను స్కానింగ్, డిజిటలీకరణ చేపట్టడం ద్వారా అక్రమాలు నియంత్రించవచ్చునని సూచించారు. ప్రాధికార చేపట్టే అభివృద్ధి పనులు, నిర్ణయాలను ఎప్పటికప్పుడు డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలని వివిధశాఖల అధికారులు, నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని, అక్రమాలలో భాగస్వామ్యులైనవారిపై క్రిమినల్ కేసుల నమోదుతోపాటు ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వారినుంచే వసూలు చేయాలని సూచించారు.

● భూ అక్రమార్కులతో చేతులు కలిపి పరిహారం, భౌతికంగా లభ్యం కాని ఇంటి స్థలాలు పంచే విధానంలో ఇష్టారాజ్యంగా ప్రాధికారలు వ్యవహరించాయనే విమర్శలు ఉన్నాయి. ఒక వ్యక్తికి 30-40 ఇంటి స్థలాలను పంపిణీ చేయడం, పరిహారంగా ఇంటి స్థలాల పంపిణీలో నిబంధనలు గాలికి వదిలేశారు. మైసూరులో వెలుగులోకి వచ్చిందిగానీ ప్రతి అభివృద్ధి ప్రాధికారలోనూ ఇదే విధానం కొనసాగినట్టు కమిషన్ స్పష్టం చేసింది. ఇష్టారాజ్యంగా ఇంటి స్థలాలను పంపిణీ చేయకుండా కార్పొరేషన్లు అవసరాల కోసం స్వాధీనం చేసుకునే భూమికి పరిహారం చెల్లించాలి. స్వాధీనం చేసుకోకుండానే ఉపయోగించుకుంటే అటువంటి భూములు కల్గినవారు పరిహారంతోపాటు పరిమితిలోగా ఇంటి స్థలాలు కేటాయించాలి. ఇంటి స్థలాల కేటాయింపులో ఏ స్థాయిలో అక్రమాలు జరిగినా కఠినంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాజీవనంలో అవినీతికి పాల్పడేవారు అటు పాలకులైనా చర్యలు తప్పనిసరిగా ఉండాలి.

● నగరాభివృద్ధి, రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగం, టౌన్‌ప్లానింగ్‌శాఖలలో ఉన్నతస్థాయి అధికారులు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. తప్పు చేసిన అధికారులు, సిబ్బందితోపాటు ఇళ్లస్థలాల్లో అక్రమంగా లబ్ధిపొందినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఖజానాకు జరిగిన నష్టాన్ని వసూలు చేయాలి. సమగ్ర పాలనాత్మకతకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆధునీకరణ చేపట్టేందుకు అవసరమైన ప్రతి ప్రాధికారలోనూ సాంకేతిక సిబ్బందిని నియమించాలి. శాఖలవారీగా సమాలోచనలు జరిపి ఈ-కార్యాలయ వ్యవస్థను పరిచయం చేసి వెబ్‌సైట్‌ల ద్వారా ఆధునీకరించిన సమాచారం అందుబాటులో ఉంచాలి. ప్రాధికార సభలు తీసుకునే నిర్ణయాలను అంతకుముందు అజెండాలోని అంశాలను ఏ స్థాయిలో ఉన్నాయో పరిశీలించి వాటిని మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలి. అన్ని ప్రాధికారలలోనూ పనిచేసే అధికారులు, సిబ్బంది కనీసం రెండు వారాలకోసారి ప్రగతి సమీక్ష జరపాలి. అప్పుడే ప్రాధికారలలో అవినీతిని నియంత్రించేందుకు సాధ్యమని దేశాయ్ కమిషన్ స్పష్టం చేసింది.

నేటి నుంచి సీపీఏ సమ్మేళనం

● దేశవ్యాప్తంగా శాసనసభ స్పీకర్లు, సభాపతుల రాక ● లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా పర్యవేక్షణలో సదస్సు

● బెంగళూరుకు చేరుకున్న ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పార్లమెంటరీ వ్యవహారాలు ఎలా సాగాలనే అంశంపై కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) 11వ సమ్మేళనం గురువారం నుంచి బెంగళూరులో జరగనుంది. సీపీఏ చైర్మన్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సమ్మేళనాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. ఆయన పర్యవేక్షణలోనే మూడురోజులపాటు సదస్సు కొనసాగనుంది. శాసనసభ కలాపాలలో చర్చలు, సభ్యులు లేవనెత్తే అంశాలు, ప్రజలలో నమ్మకం కలిగించేలా ఉండాలనే లక్ష్యంతో సదస్సు కొనసాగనుంది. సమ్మేళనంలో దేశంలోని వివిధ శాసనసభలు, పరిషత్‌లలో కొనసాగిన చర్చలు, అర్థవంతమైన అంశాలను ప్రస్తావిస్తూనే శాసనసభ కార్యకలాపాలు ఏ విధంగా నిర్వహించాలనేది స్పీకర్లు, సభాపతులకు అవగాహన కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా ఢిల్లీతోపాటు పలు రాష్ట్రాలలో సభలు జరిగాయి. 11వ సమ్మేళనం బెంగళూరులో నిర్వహించదలిచారు. గురువారం సాయంత్రం విధానసౌధ తూర్పుద్వారం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై పరిషత్ సభాపతి బసవరాజ హొరట్టి, సీఎం సిద్దరామయ్య, రాజ్యసభ ఉపసభాపతి హరివంశ్ ప్రారంభించనున్నారు. ప్రత్యేక అతిథిగా లోక్‌సభ స్పీకర్ పాల్గొంటారు. కర్ణాటక శాసనసభ స్పీకర్ యూటీ ఖాదర్ స్వాగత ఉపన్యాసం చేయనున్నారు. 13వ తేదీ ముగింపు సమావేశంలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ పాల్గొననున్నారు. సీపీఏ ప్రధాన కార్యదర్శి, విదేశీ పార్లమెంటరీ చైర్మన్ సమ్మేళనానికి ఆహ్వానించారు. సమ్మేళనంలో స్పీకర్‌లు, డిప్యూటీ స్పీకర్‌లు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభ కార్యదర్శులతోపాటు ప్రతినిధులు భాగస్వామ్యులు కానున్నారు. కాగా బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు బెంగళూరుకు చేరుకున్నారు. ఆయనకు విధానసౌధ అధికారులు చంద్రమోహన్ తదితరులు సాదరంగా స్వాగతించారు.



ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును స్వాగతిస్తున్న విధానసౌధ అధికారుల బృందం

స్పీకర్ తీరుపై పరిషత్ సభాపతి ఆగ్రహం

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): శాసనసభ స్పీకర్ యూటీ ఖాదర్ తీరుపై విధానపరిషత్ సభాపతి బసవరాజ హొరట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్‌కు నేరుగా లేఖ రాశారు. ఇటీవల కొన్నిరోజులుగా సాగుతున్న పరిణామాలు సమంజసంగా లేవని, ఏకాభిప్రాయంతోనే నిర్ణయం తీసుకోవడాన్ని ఆయన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు. విధానసౌధ ప్రాంగణంలో పుస్తకమేళా, లేజర్‌లైట్ ఏర్పాటుతోపాటు కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సు ఏర్పాటు విషయంలోనే కనీసరీతిలో కూడా తమను ప్రస్తావించలేదని లేఖలో పేర్కొన్నారు. భవిష్యత్తులో మార్పు ఉంటుందని భావిస్తున్నట్టు లేఖ ద్వారా డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అన్ని సహించుకుని వస్తున్నానని, ఇకపై ఇదే రీతిలో కొనసాగితే బాగుండదని లేఖలో పేర్కొన్నారు. కాగా సభాపతి లేఖకు స్పీకర్ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రజాప్రభుత్వ వ్యవస్థలో విధానపరిషత్, అసెంబ్లీ రెండు నాణేనికి చెరోవైపు ఉన్నట్టేనని, మీ అభిప్రాయానికి సంపూర్ణంగా సహకరిస్తానన్నారు. అయితే లేఖలో ప్రస్తావించినట్టుగా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో పుస్తక మేళా జరిగిందని, గవర్నర్ ప్రారంభసభలో మీరూ పాల్గొన్నారని వివరించారు. విధానసౌధకు లేజర్‌లైట్ ఏర్పాటులోనూ సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సమ్మేళన విషయమై లోక్‌సభ కార్యాలయం నుంచి వివరణ కోరారని, మీ చాంబర్‌లోనే నేను చర్చించానని, తాజ్ వెస్టెండ్ హోటల్‌లో నిర్వహించేందుకు మీరు సుముఖత తెలిపారన్నారు. వ్యక్తిగతంగా నేను ఏ నిర్ణయాలు తీసుకోలేదని తెలిపారు.

భార్యను చంపి ప్రమాదంగా చిత్రీకరించే యత్నం

● అడ్వకేట్ భర్తతోపాటు మరో ఇద్దరి అరెస్టు



చైతాలి (ఫైల్) ప్రదీప్ ప్రదీప్ మిత్రులు

బెంగళూరు, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): ఆరు నెలల గర్భంతో ఉన్న భార్యను హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నానికి పోలీసులు షాక్ ఇచ్చారు. అడ్వకేట్ అయిన భర్తతోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసినట్టు బెళగావి జిల్లా ఎస్పీ భీమాశంకర్ గుళేద్ తెలిపారు. 7వ తేదీ కాగవాడ తాలూకా ఉగార గ్రామానికి చెందిన చైతాలి(23)ను హత్య చేసినట్టు ఎస్పీ తెలిపారు. ఆమె భర్త, అడ్వకేట్ ప్రదీప్ అన్నాసాహెబ్ కిరణగి, సద్దాం అక్బర్ ఇమాందార్, రాజన్ గణపతి కాంబళెలను అరెస్టు చేశామన్నారు. కాగవాడ పోలీసులకు ఆదివారం రాత్రి ప్రదీప్ ఫోన్ చేసి భార్యకు ప్రమాదం జరిగిందని, మీరు రక్షించాలంటూ వేడుకున్నారు. ఉన్నత చికిత్సకోసం కాగవాడలోని కమ్యూనిటీ ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్టు తెలిపారు. వెంటనే ఓ కానిస్టేబుల్ ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే కాగవాడ ఆసుపత్రికి ఎవరూ చేరుకోలేదు. అడ్వకేట్‌కు ఫోన్ చేస్తే పరిస్థితి విషమించడంతో మహారాష్ట్రలోని మీరజ్ ఆసుపత్రికి తీసుకెళ్లానని అయితే భార్య మృతి చెందారని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియలను త్వరితగతిన జరపాలని, తదుపరి చర్యలు కొనసాగిస్తామని పోలీసు కానిస్టేబుల్‌కు వివరించారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌తోపాటు ఎస్సైకు అడ్వకేట్ పదే పదే ఫోన్ చేశారు. చైతాలి, ప్రదీప్‌లు ఒకే గ్రామానికి చెందినవారు. ప్రేమించుకుని రెండేళ్ల తర్వాత పెళ్లి చేసుకున్నారు. అయితే ప్రదీప్‌కు మరో మహిళతో ప్రేమ ఏర్పడింది. ఆ మహిళతో ఇతడికి ఇప్పటికే వివాహం జరిగింది. చైతాలికి బిడ్డ పుడితే అందరికీ తెలిసిపోతుందని పథకం ప్రకారం చంపదలిచారు. ఇలా ఆదివారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్దామని భార్యను ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు. గ్రామం దాటాక మూత్రవిసర్జన చేయాలని ద్విచక్రవాహనం ఆపాడు. అంతలోనే ప్రదీప్ మిత్రులు కారులో వచ్చి రోడ్డుపక్కన ద్విచక్రవాహనం వద్ద నిలబడి ఉన్న ఆమెను ఢీ కొట్టారు. ఆ తర్వాత అదే కారులో ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్టు నాటకం ఆడారు. కొంతమేర గాయాలైన ఆమెను తలకు రాడ్‌తో బలంగా కొట్టగా ఆమె మృతి చెందారన్నారు. ప్రమాదస్థలానికి వెళ్లినప్పుడే అనుమానం వచ్చిందని ఆ కోణంలోనే విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. వారు ప్రదీప్‌తోపాటు ఇద్దరు వేర్వేరు అభిప్రాయాలు తెలిపారని సమగ్ర విచారణలో వాస్తవాలు అంగీకరించారన్నారు.



ఫ్రీడం పార్కులో భారీ నిరసన

వర్గీకరణలో అన్యాయం అంటూ..

భారీ నిరసన

● మహిళ ఆత్మహత్యాయత్నంతో ఉద్రిక్తత

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్లు కొన్ని కులాలకే ప్రాధాన్యం ఇచ్చారని వివిధ ఉపకులాలకు చెందిన వేలాదిమంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. నగరంలోని ఫ్రీడం పార్కులో బుధవారం జరిగిన నిరసన వేళ ఓ మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించడం తీవ్ర గందరగోళానికి కారణమైంది. బంజారా, బోవి, కొరమ, కొరచ కులాలను సీ కేటగిరీకి చేర్చి 5శాతం రిజర్వేషన్ వర్తింపచేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలోనే ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఓ మహిళ నిరసన వేదికకు సమీపంలోనే ఆత్మహత్యకు ప్రయత్నించారు. హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసులు మహారాణి కాలేజ్ సర్కిల్, కేఆర్ సర్కిల్‌తోపాటు పలు చోట్ల అడ్డుకోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఎస్సీ సముదాయంలో మాదిగ సముదాయానికి 6శాతం, మాల సముదాయానికి 6శాతం, ఇతర వర్గాలకు 5శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని సీఎం ఆగస్టు 20న ప్రకటించారన్నారు. పలు కులాలకు బంజారా, బోవి, కొరచ, కొరమ కులాలకు అన్యాయం జరిగిందన్నారు. మా కులాలకు అన్యాయం చేసేందుకు వర్గీకరణ అవసరమా..? అని ప్రశ్నించారు. నిరసనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు



ఆత్మహత్యకు యత్నించిన మహిళ

ఉరిమే ఉత్సాహం

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 15నెలల కాలంలోనే అమలు చేశామని చెబుతూ బుధవారం అనంతపురంలో కూటమి పార్టీల నాయకులు సూపర్ సిక్స్-సూపర్‌హిట్ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచే కాక వివిధ జిల్లాల నుంచి అశేష సంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. సభా ప్రాంగణంలో, సభ సమీపంలో కార్యకర్తలు ఉత్సాహ దృశ్యాలు కనిపించాయి. అవి ఇలా...

● ఈ దూకుడూ.. సాటెవ్వడూ..



ఆత్మకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బారికేడ్లు మా ఉత్సాహాన్ని ఆపలేవు అంటూ కొందరు యువకులు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలోకి దూకారు. లక్షలాదిగా తరలివచ్చిన ప్రజల మధ్య తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు నిర్వాహకులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఉరిమే ఉత్సాహంతో వచ్చిన యువత వాటిని దాటుకుంటూ సభా ప్రాంగణంలోకి ప్రవేశించారు.

● దప్పిక తీరేలా..



రాప్తాడు/ఆత్మకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): లక్షలాదిగా తరలివచ్చిన టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, ప్రజల దాహార్తి తీర్చడానికి మొబైల్ వాహనాల్లో పలువురు వలంటీర్లు తాగునీరు, మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్న వారికి ఇది కాస్త ఉపశమనం కలిగించింది.

● జెండెనక జెండ గట్టి..



అనంతపురం రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హైదరాబాదు- బెంగళూరు హైవే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల జెండాలతో నిండిపోయింది. రూరల్ మండలంలోని రాజీవ్ కాలనీ సమీపంలో హెచ్చెల్సీ నుంచి రాప్తాడు సమీపంలోని డాల్ఫిన్ డాబా వరకు జాతీయ రహదారి- 44పై కూటమి పార్టీల జెండాలను ఏర్పాటు చేశారు. హైవేపై రాకపోకలు సాగించేవారికి ఆరు కిలో మీటర్ల మేర జెండాలే కనిపించాయి.

● కలిసి ఎగరేస్తాం..



అనంతపురం రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉరకలెత్తే ఉత్సాహం, ఆకాశమే హద్దు అంటూ బస్సు టాపుపైకి చేరింది. సూపర్‌హిట్ సభకు వచ్చిన కొందరు యువకులు మూడు పార్టీల భారీ జెండాలు చేతబట్టి ఈలలు, కేకలతో పార్టీ కార్యకర్తలను మరింత ఉత్సాహపరిచారు

● సై.. చిందెయ్..



గార్లదిన్నె, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): డప్పు కొడితే తాళైనా చిందేయాల్సిందే అన్నట్లు సూపర్‌హిట్ సభ సాగింది. సభకు హాజరైన అశేష జనవాహినిని ఉత్సాహపరిచేందుకు కొందరు డప్పు మోత మోగించారు. ఈ డప్పు శబ్దానికి అనుగుణంగా ఉరవకొండ నియోజకవర్గం పెద్ద కొట్టాల పల్లికి చెందిన 70ఏళ్ల వృద్ధుడు వన్నూరప్ప టీడీపీ జెండా పట్టుకుని చిందులు వేశాడు.

● ఇక్కడైనా...



శింగనమల: ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్యలు ఇక్కడైనా ఓ కొలిక్కి వస్తాయేమోనని పలువురు అర్జీలు ఇచ్చారు. అనంతపురంలో జరిగినా సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభ వద్ద బుధవారం ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. సభకు వచ్చిన ప్రజలు వివిధ రకాల సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు ఇచ్చారు.

● చంద్రన్న కోసం.. తాతయ్య భుజాలపై..



గార్లదిన్నె/కూడేరు: చంద్రన్నతోనే భవిష్యత్తు బాగుంటుందన్న నమ్మకంతో అనేకమంది తమ పిల్లలతో సూపర్‌హిట్ సభకు బుధవారం వచ్చారు. చంద్రన్న విజనరీ మాటలు తమ బిడ్డలకు ప్రత్యక్షంగా వినిపించాలని వారిని తమ భుజాలపై మోస్తూ కనిపించారు. నార్పలకు చెందిన సుబ్బరాయుడు ఎండను సైతం లెక్క చేయకుండా తన మనవడిని భుజాలపైన ఎత్తుకుని వచ్చాడు. అలాగే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుసికొట్టాలకు చెందిన వృద్ధుడు ఆంజనేయులు తన మనవరాలిని భుజాలపై ఎత్తుకుని సూపర్ సిక్స్ సభకు హాజరయ్యాడు.

సూపర్ హిట్టే కదా..?

● సూపర్ సిక్స్ పథకాల అమలుపై సీఎం
● ప్రజలను ప్రశ్నించి చప్పట్లు కొట్టించిన చంద్రబాబు





అనంతపురం అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏం తమ్ముళ్లా..! మన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్టే కదా అని సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ జీఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ భారీ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వినూత్నంగా ప్రసంగించారు. సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును వివరిస్తూ ప్రజలతోనే సూపర్ హిట్ అంటూ చెప్పించారు. ముందుగా.. ఏం తమ్ముళ్లు.. హుషారుగా ఉన్నారా..? ఉంటే గట్టిగా చప్పట్లు కొట్టి చెప్పండి అంటే అందరి చేత చప్పట్లు కొట్టించారు. ఈ సభ రాజకీయాలు, ఓట్ల కోసం కాదని, ప్రస్తుతం ఎన్నికలు కూడా ఏవి లేవని, ఇది బాధ్యత కలిగిన ప్రభుత్వం కావడంతోనే ఇచ్చిన మాటను నెరవేర్చామని చెప్పడానికే అనంతపురానికి వచ్చామన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని చెప్పేందుకు ఇక్కడు వచ్చామని, మీ ఆశీర్వాదం.. మీ భాగస్వామ్యం కోసమే ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు. ఇంకా ముఖ్యమంత్రి మాటల్లో...

● తమ్ముళ్ల గుర్తుందా? సూపర్ సిక్స్‌పై వాళ్లు ఏమన్నారో, సూపర్ సిక్స్ అంటే అవహేళన చేసి మాట్లాడారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యమన్నారు. పిల్లలందరికి తల్లికి వందనం అంటే ట్రోలింగ్ చేశారు. మెగా డీఎస్సీ అంటే అవదన్నారు. దీపం వెలగదన్నారు. ఉచిత బస్సు.. కదలదన్నారన్నారు. ఇప్పుడు మీరు చెప్పండి ఇవన్నీ నిజం చేశామా.. లేదా ?

● కుటుంబ స్థితిగతులను మార్చేది చదువు అన్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా.. పరిమితులు లేకుండా అందరికి రూ.15వేలు ఇచ్చాం. అందుకే తల్లికి వందనం సూపర్ హిట్ అన్నారు. తాను తల్లికి వందనం అంటే.. సూపర్ హిట్ అని గట్టిగా చెప్పాలని సూచించగా..మహిళలు గట్టిగా చప్పట్లు కొడుతూ సూపర్ హిట్ అని నినదించారు.

● ఫ్రీ బస్సు జెట్ స్పీడుతో దూసుకుపోతోంది. అందుకే స్త్రీ శక్తి సూపర్ హిట్ అని సీఎం అనగా.. మహిళలు చప్పట్లు కొడుతూ మద్దతునిచ్చారు.

● మనకు అన్నం పెట్టేది అన్నదాత. ఆ అన్నదాతకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చామన్నారు. కేంద్రంతో కలిసి మూడు విడతల్లో రూ.20వేలు ఇస్తామని చెప్పాం. తొలి విడతలో రూ.7వేలు ఇచ్చామన్నారు. 47 లక్షల మంది రైతులకు రూ.3173 కోట్లు బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు.

● దీపం-2 కింద ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇచ్చాం. ప్రతి ఇంటిలో వెలుగులు నింపాం కాబట్టి.. దీపం-2 సూపర్ హిట్ అవునా.. కాదా అంటూ మహిళలను ప్రశ్నించగా వారంతా అవునంటూ చప్పట్లు కొట్టారు.

● యువగళం పాదయాత్రలో 20 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్నాం. ఏడాదిలో మెగా డీఎస్సీ ద్వారా 16347 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఒక్క రూపాయి అవినీతి లేదు. మెరిట్ ప్రకారం ఇచ్చాం.. ఇది ఎన్డీయే కమిట్‌మెట్ అన్నారు. యువత మేలుకో.. మీ భవిష్యత్‌ను బంగారు భవిష్యత్ చేసే బాధ్యత మాదన్నారు. అందుకే యువ గళం సూపర్ హిట్ అనగానే.. యువత కేరింతలు కొట్టింది.

● భారత దేశంలో అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం.. సంక్షేమ పండుగ.. మనం ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం. ప్రతి నెలా ఒకటో తేదీన 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఇప్పటిదాకా రూ.45 వేల కోట్లు పంపిణీ చేశామని.. ఇది సూపర్ హిట్ అన్నారు.

● దసరా రోజున ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర కింద రూ.15వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. సంతోషమేనా? అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో చెప్పాం.. ఎన్ని కష్టాలు వచ్చినా చేస్తామని వెల్లడించారు.

● సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళుతున్నాం. ఈ పరిస్థితుల్లో వైసీపీ ఉనికి కోల్పోతోంది. అందుకే ఫేక్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా.. పార్టీ ఆఫీస్‌లో కూర్చొని సోషల్ మీడియా ఆఫీస్‌లు పెట్టారు. సిద్ధం అని ఎగిరిపడ్డారు... అసెంబ్లీకి రండి.. చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాజకీయాల్లో ఓనామాలు తెలియవాళ్లు.. ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రతిపక్ష హోదా నేను ఇచ్చేది కాదని.. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చేదన్నారు.

● ప్రధాని నరేంద్రమోదీ దసరా కానుక ఇస్తున్నారు. పన్నులన్నీ తగ్గిస్తున్నారు. వస్తువులు మీకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. పన్నుల తగ్గింపు మంచి నిర్ణయమన్నారు. మంచి నిర్ణయం అని చప్పట్లు కొట్టి సంఘీభావం తెలపాలని చెప్పగా.. అందరూ చప్పట్లు కొట్టారు.

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

అనంతలో ఇలాంటి సభ.. అదృష్టం
కూటమి ఎమ్మెల్యేలు, నేతల హర్షం

అనంతపురం విద్య, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉమ్మడి అనంత జిల్లా నేతలు పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన సూపర్‌సిక్స్. సూపర్‌హిట్ సభలో ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని పేర్కొన్నారు. మాట నిలబెట్టుకునే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అనంతలో సూపర్‌సిక్స్. సూపర్‌హిట్ పేరుతో ఇంతపెద్ద సభ నిర్వహించుకోవడం మన అదృష్టం అన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే వైసీపీ ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తోందని, వాటిని తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

● మాట నిలబెట్టుకునే నేత చంద్రన్న



సైకో సీఎం జగన్ వల్ల రైతులతో పాటు అన్ని వర్గాలు ఎన్నో ఇబ్బందులు పడ్డాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ప్రధానంగా మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. మాట నిలబెట్టుకునే నాయకుడు మన చంద్రన్న. అందుకే ఈరోజు రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది.

- పరిటాల సునీత, ఎమ్మెల్యే, రాప్తాడు

● చంద్రబాబు ముందుచూపు వల్లే ఫలాలు



తాగు, సాగునీటికి టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అడుగులు వేస్తే.. ఆ ప్రణాళికలను చంద్రబాబు అమలు చేయడం వల్లనే ఫలాలు పొంది రాయలసీమ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. రాయలసీమ నీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు ఖర్చు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాదిలోనే 80 శాతం అమలు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి జగన్ వరకు కరువుకు ఆలవాలమైన సీమను ఓట్ల కోసమే వాడుకున్నారు.

-కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే, రాయదుర్గం

● కదిరిలో గొడ్డలి కొని బాబాయిని చంపించారు..



కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రతిష్టను ప్రపంచానికి చాటిచెప్పడానికి మేం చూస్తున్నాం. ఇలాంటి పుణ్యక్షేత్రమైన కదిరిలో గొడ్డలికొని సొంత బాబాయిని చంపించిన దుర్మార్గుడు జగన్. కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ.25లక్షల ఆరోగ్య బీమా తీసుకువచ్చాం. వైసీపీ ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చింది. ఇపుడు అదే వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గుర్తించాలి.

- కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెల్యే, కదిరి

● నా జన్మలో మరుపురాని సభ



కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చింది. ఈ నేపథ్యంలోనే అనంత నియోజకవర్గంలో సూపర్‌సిక్స్. సూపర్ హిట్ పేరుతో ఇంత పెద్దఎత్తున సభ నిర్వహించుకోవడం నా జన్మలో మరిచిపోలేనిది. అనంత నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

-దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, ఎమ్మెల్యే, అనంతపురం

● రహదారుల రూపురేఖలు మార్చాం



వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లు అధ్వాన్నంగా ఉండేవి. దీంతో వాహనదారులు, ప్రజలు అనేక అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారుల నిర్మాణాలకు రూ. 900 కోట్లు ఖర్చుపెట్టి రూపురేఖలు మార్చాం. హైవేలకు కేంద్రం నిధులు తెచ్చి నిర్మాణాలు చేపడుతున్నాం. ప్రజలు వాస్తవాలను గుర్తించాలి. పనిచేసే కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలి.

-అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెల్యే, కళ్యాణదుర్గం

● దళితుల అభివృద్ధికి ప్రత్యేక కృషి



దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులకు చెందిన 27 పథకాలను రద్దుచేసి తీరని అన్యాయం చేసింది. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దళితుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడిని అందరూ ఆదరించాలి.

-ఎంఎస్ రాజు, ఎమ్మెల్యే, మడకశిర

● ఆ నలుగురితోనే రాష్ట్ర భవిష్యత్తు



రాష్ట్ర భవిష్యత్తుకు ఆ నలుగురు నేతలు మూలస్తంభాలు. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఉన్నారు. ఈ నలుగురి వల్లే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోంది. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.

-జేసీ అశ్మిత్‌రెడ్డి, ఎమ్మెల్యే, తాడిపత్రి

● బడుగులు అంటే చంద్రబాబుకు ఇష్టం



బడుగులు అంటే ముందు నుంచి టీడీపీకి ప్రాణం. ఇపుడు అదే స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగుతున్నారు. అందుకే బడుగుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారు. రాయలసీమ ఈరోజు కోనసీమలా కనిపిస్తోంది అంటే అది చంద్రబాబు కృషే.

-గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే, గుంతకల్లు

● నమ్మకాన్ని నిలబెట్టుకున్న కూటమి



కూటమిపై నమ్మకం పెట్టుకొని ఎన్నికలలో గెలిపించారు. ఇపుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. మహిళల సంక్షేమం, రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

-బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెల్యే, శింగనమల

● డీఎస్సీ అంటే టీడీపీనే..



విద్యారంగానికి ఆది నుంచి టీడీపీ పెద్దపీట వేస్తోంది. టీచర్ల నియామకాలకు సంబంధించి డీఎస్సీ అంటేనే టీడీపీ గుర్తుకు వస్తుంది. ఇప్పటివరకు 13 డీఎస్సీ నియామకాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చిందంటే విద్య పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం 16వేలకుపైగా టీచర్ పోస్టులను భర్తీ చేస్తోంది. వైసీపీ హయాంలో అన్ని రంగాలు ధ్వంసమయ్యాయి.

-పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెల్యే, పుట్టపర్తి

● జగన్ పాలనలో సర్వనాశనం



జగన్ పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలను సర్వనాశనం చేశారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి కష్టపడి పనిచేస్తున్నారు. మరోవైపు ప్రజలను ఆదుకోవడం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారు. అనంతలో విజయోత్సవ సభ నిర్వహించడం, విజయవంతం కావడం ఆనందంగా ఉంది.

- వెంకటశివుడు యాదవ్, జిల్లా అధ్యక్షుడు, టీడీపీ

● సమష్టిగా పనిచేస్తున్నాం



రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మా నేత పవన్‌కల్యాణ్ కూటమితో కలిసి పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తితోనే అభివృద్ధికి కృషి చేస్తున్నాం. జిల్లాలోనూ సమన్వయంతో సమష్టిగా పనిచేస్తున్నాం. హామీల మేరకు పథకాలు అమలు చేయడం సంతోషదాయకం.

- టీసీ వరుణ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, జనసేన

● సమన్వయంతోనే అభివృద్ధి



రాష్ట్రంలో ఆర్థిక సమస్యలతోపాటు అనేక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం ఎంతో అభినందనీయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సాగుతుండడం వల్లనే ఈరోజు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోంది. ఇదే స్ఫూర్తితోనే కూటమి పార్టీలు ముందుకు సాగుతాయి. ప్రజలు ఆదరించాలి.

-కొనకొండ్ల రాజేష్, జిల్లా అధ్యక్షుడు, బీజేపీ

● ఏ కార్యక్రమమైనా 'అనంత' నుంచే..



అనంత జిల్లాకు ఆది నుంచి ఓ చరిత్ర ఉంది. టీడీపీ ఏ కార్యక్రమం చేపట్టినా ఇక్కడ నుంచి మొదలు పెడుతూ వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి అనంత జిల్లా అంటే అదే ప్రేమ చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సూపర్ సిక్స్. సూపర్‌హిట్ ప్రతిష్ఠాత్మకమైన సభను ఇక్కడ నిర్వహించడం ఆనందదాయకం.

-అంజినప్ప, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, టీడీపీ

కృతజ్ఞతగా ఉంటాం

అనంతపురం వేదికగా నిర్వహించిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ సభకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి అనేకమంది తరలివచ్చారు. ఈ సందర్భంగా కొందరు సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్‌పై తమకున్న అభిమానాన్ని వెల్లడించారు. మరికొందరు ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధిని వివరించి, హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటామని పేర్కొన్నారు.

● [illegible]



రాప్తాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): 'ముఖ్యమంత్రి చంద్రబాబంటే నాకెంతో అభిమానం. అందుకే సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభకు వచ్చా' అని కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన 70 ఏళ్లు పైబడిన వృద్ధుడు ఉత్సాహంగా పేర్కొన్నాడు. అనంతపురం నగరంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి వచ్చిన వృద్ధుడిని పలకరించగా చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు గురించి ఎన్నో విషయాలు ఆయన వెల్లడించారు.

● [illegible]



మాకు గ్యాస్ డబ్బు వచ్చాయ్. కట్టెల పొయ్యి నుంచి గ్యాస్ పొయ్యిపై వంటలు చేయడం అలవాటైంది. మొదట్లో గ్యాస్ అంటే భయంవేసేది. తర్వాత గ్యాస్ అయిపోయిందంటే డబ్బుల కోసం భయపడాల్సి వచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి, డబ్బులు ఇస్తూ మాలాంటి పేదలను ఆదుకుంటోంది.

● రూ.4 వేలే ఆసరా: కొండమ్మ, ఎద్దులపల్లి



రూ.నాలుగు వేలే ఆసరా : కొండమ్మ, [illegible] ప్రతినెలా ఇచ్చే పింఛన్ నాలుగు వేల పింఛన్ నాకు ఆసరా. [illegible] ఇబ్బందులు పడుతున్నా. [illegible] చంద్రబాబు [illegible]

● [illegible] ఆనందమ్మ, పెరుగుపాళెం



పండుగలకు సరుకులు కొనాలన్నా, [illegible] వెళ్లాలన్నా బస్సు ఎక్కిదిగాల్సిందే. మా ఊరి నుంచి కళ్యాణదుర్గానికి రూ.50 [illegible] రూ.100 [illegible] మా ఊరి నుంచి కళ్యాణదుర్గానికి రూ.50చార్జి. ఇప్పుడు రానుపోను రూ.100ఆదా అవుతున్నాయి. ఈ లెక్కతో ఇంకా అవసరాన్ని తీర్చుకోవచ్చు. ఉచిత బస్సు ప్రయాణం [illegible] కృతజ్ఞతగా ఉంటాం.

● ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం వచ్చింది: రాములమ్మ, నరసాపురం



[illegible] కింద డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో [illegible] ఆధార్‌కార్డు అప్‌డేట్ చేయడం లేటైం [illegible] బాగుంటుంది.

● [illegible]



కూటమి ప్రభుత్వం కొలువుదీరడంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కీలక [illegible] ఆయన సిద్ధాంతాలు నచ్చి చాలామంది కూటమి వైపు ముగ్గు [illegible] సేవలందిస్తున్నారు. ఎన్నికల హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి [illegible] జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక [illegible] నచ్చి

● టవరంత అభిమానం



[illegible] అనంతపురం [illegible] సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): [illegible] రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వేదికపైకి రావడంతో కార్యకర్తలు, అభిమానులు కేకలు, ఈలలతో హోరెత్తించారు. స్పీకర్ల కోసం ఏర్పాటు చేసిన టవర్‌పైకి సుమారు 20మందికిపైగా కార్యకర్తలు ఎక్కి హల్‌చల్ చేశారు. వారిని టవర్‌పై నుంచి దింపడానికి నిర్వాహకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

● అదిగో వీరమల్లు..!

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హెలీకాప్టర్‌లో ఉన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను చూసి ఆయన అభిమానులు ఉప్పొంగిపోయారు. అదిగో వీరమల్లు, ఇదిగో ఓజీ అంటూ కేకలు వేశారు. హెలీకాప్టర్ పైకి ఎగురుతున్న సమయంలో జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు తమ సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీసేందుకు ఎగబడ్డారు.




పైకి ఎగురుతున్న పవన్ కల్యాణ్ హెలీకాప్టర్‌ను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ... కేకలు వేస్తున్న కార్యకర్తలు

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాలమ్...

ఓ హెన్రీ (జయంతి)



కలంపేరు 'ఓ హెన్రీ'తో పేరొందిన విలియం సిడ్నీ పోర్టర్ 1862 సెప్టెంబరు 11న అమెరికా దేశం నార్త్ కరోలినా ప్రాంతంలో జన్మించారు. ఆయన కథలు ఆకట్టుకునేలా ఉండే చిత్ర విచిత్రంగా, ఆసక్తిగా ముగిసేవి. కవితారంగంలోనూ, నవలా రంగంలోనూ ఆయన తనదైన ముద్ర వేశారు. 381 చిన్నకథలు రాశారు. తన 47వ యేట 1910 జూన్ 5న కన్నుమూశారు. ఆయన గౌరవార్థం చిన్నకథల రంగంలో రాణిస్తున్న వారికి 'ఓ హెన్రీ అవార్డు' ఏటా ఇస్తున్నారు.

వినోబా భావే (జయంతి)



ప్రముఖ గాంధేయవాది ఆచార్య వినోబా భావే 1895 సెప్టెంబరు 11న మహారాష్ట్రలోని గగోదే ప్రాంతంలో జన్మించారు. అసలు పేరు వినాయక్ నరహరి భావే. స్వాతంత్ర్య సమరయోధుడు. భూదాన ఉద్యమంలో దేశ వ్యాప్తంగా పాదయాత్రలో చురుగ్గా పాల్గొని ప్రజలను చైతన్యం చేశారు. మహాత్మాగాంధీకి ఆధ్యాత్మిక వారసుడిగా గుర్తింపు పొందారు. భగవద్గీతను మరాఠీ భాషలోకి అనువదించారు. రామన్ మెగసెసే పురస్కారం అందుకున్న తొలి వ్యక్తి. 1982 నవంబరు 15న కన్నుమూశారు. 1983లో మరణానంతర 'భారతరత్న' ప్రకటించారు.

లాలా అమరనాథ్ (జయంతి)



భారత క్రికెట్ పితామహగా అభివర్ణించబడిన 'పద్మభూషణ్' గ్రహీత లాలా అమరనాథ్ భరద్వాజ్ 1911 సెప్టెంబరు 11న పంజాబ్ రాష్ట్రం కపుర్తలాలో జన్మించారు. గొప్ప క్రికెటర్, దేశ టెస్ట్‌క్రికెట్‌లో నేషనల్ క్రికెట్ టీమ్ నుంచి తొలి సెంచరీ చేసిన బ్యాట్స్‌మన్‌గా గుర్తింపు పొందారు. 1952లో తొలి టెస్ట్ సిరీస్‌కు కేప్టెన్‌గా వ్యవహరించి పాకిస్థాన్ జట్టుపై విజయం సాధించారు. ఆయన కుమారులు సూరిందర్, మొహిందర్ అమరనాథ్ కూడా టెస్ట్‌ప్లేయర్‌లు. మనవడు దిగ్విజ్ ఫస్ట్‌క్లాస్ ప్లేయర్‌గా రాణిస్తున్నారు. 1994లో సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. 2000 ఆగస్టు 5న కన్నుమూశారు.

బుజ్జాయి (జయంతి)




'బుజ్జాయి'గా పేరొందిన దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి 1931 సెప్టెంబరు 11న తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో జన్మించారు. 'పద్మభూషణ్' పురస్కార గ్రహీత. తొలి పిల్లల కార్టూన్ పుస్తకాలతో 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్స్' గా గుర్తింపు పొందారు. పంచతంత్ర కథలు, బొమ్మలతో జానపదం, చారిత్రాత్మకం సహా పలు రకాల సందేశాలతో ఆయన కథలు ఉండేవి. 'డుంబు'ను కార్టూన్ ప్రపంచానికి పరిచయం చేశారు. ఆయన కథలు, బొమ్మలు, రచనలు ఆంగ్లం సహా వివిధ భాషలలో పత్రికలలో దేశ వ్యాప్తంగా ఆరు దశాబ్దాలపాటు ప్రచురితం అయ్యాయి. 2022 జనవరి 28న కన్నుమూశారు.

కారైకుడి మణి (జయంతి)



మృదంగ విద్వాంసుడిగా పేరొందిన గురు కారైకుడి మణి 1945 సెప్టెంబరు 11న తమిళనాడు రాష్ట్రం కారైకుడి ప్రాంతంలో జన్మించారు. చిన్నతనం నుంచే కర్ణాటక సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. మృదంగ వాదనలో పట్ల ఆకర్షితులై గాత్ర సంగీతానికి స్వస్తి పలికారు. శృతిలయ సేవా స్కూల్ పేరిట కేంద్రాలు ఏర్పాటు చేసి చెన్నై, బెంగళూరు సహా దేశ విదేశాల్లో శిక్షణ ఇస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ కళా కారులతో కచేరీలు నిర్వహించారు. సంగీత నాటక అకాడమీ తదితర పురస్కారాలు అందుకున్నారు. 2023 మే 4న కన్నుమూశారు.

సుబ్రమణ్య భారతి (వర్ధంతి)



భారతీయార్‌గా పేరొందిన సుబ్రమణ్య భారతి 1882 డిసెంబరు 11న తమిళనాడు రాష్ట్రం తూత్తుకుడి జిల్లా ఎట్టాయపురం ప్రాంతంలో జన్మించారు. 11వ యేటకే 'భారతి' బిరుదు పొందారు. తమిళ కవి, రచయిత, పాత్రికేయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త. ఆధునిక తమిళ సాహిత్యంలో 'మహాకవి భారతి'గా పేరొందారు. తమిళం సహా సంస్కృతం, హిందీ సహా 29 భారతీయ, మూడు విదేశీ భాషలలో రాణించారు. 38వ యేట 1921 సెప్టెంబరు 11న కన్నుమూశారు.

మద్దూరి అన్నపూర్ణయ్య (వర్ధంతి)



ఆంధ్రా నేతాజీగా పేరొందిన మద్దూరి అన్నపూర్ణయ్య 1899 మార్చి 20న తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం తాలూకా కొమరగిరిలో జన్మించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు. కాంగ్రెస్, నవశక్తి, జయభారత్, వెలుగు పత్రికలు నడిపిన ఘనత ఆయనది. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అపూర్వత్యాగాలు చేసి స్వాతంత్ర్యానంతరం జాడ కనిపించకుండా పోయిన మహోన్నత నాయకుడు. 1954 సెప్టెంబరు 11న కన్నుమూశారు.

నానో యూరియా వినియోగంపై అవగాహన

అగళి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇనగలూరు, హళ్లికెర గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి నాగరాజు, రైతు సేవా కేంద్రాలలో రైతులకు నానోయూరియా వాడకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారుల సూచన మేరకు తగిన మోతాదులో ఎరువులను వాడాలన్నారు. అవసరం మేర యూరియాను అందుబాటులో ఉంచుతామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సాహిత్యాభిలాష పెంచుకోవాలి

» సీనియర్ సాహితీవేత్త డాక్టర్ శరణప్ప గబ్బూరు

దొమ్మసంద్ర, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సాహిత్యాభిలాష పెంచుకోవాలని సీనియర్ సాహితీవేత్త డాక్టర్ శరణప్ప గబ్బూరు అభిప్రాయపడ్డారు. ధర్మసాగర విద్యాసంస్థ ఆవరణలో కర్ణాటక సావిత్రిబాపులె మహిళా జాగృతి సంఘం, ధర్మసాగర పీయూ, డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించారు. శరణప్ప మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవనంలో గురువుల మాటలను శ్రద్ధగా ఆలకించి చక్కటి మనఃస్థితి కలిగి ఉండాలన్నారు. ఇటీవలికాలంలో మొబైల్ వ్యామోహంలో సాహిత్యం, కావ్యం, నవలలు, కథలను చదవడం మరిచిపోయారని విచారం వ్యక్తం చేశారు. సాహిత్యాన్ని అభ్యసించడం ద్వారా మాత్రమే కొత్త శబ్దాల పరిచయం, తద్వారా జ్ఞానాభివృద్ధి అభిప్రాయపడ్డారు. సమాజాన్ని చక్కదిద్దే వ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలన్నారు. సావిత్రి బాపులె మహిళా జాగృతి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, యోగా ప్రాధ్యాపకురాలు రత్న వెంకటేశ్ మాట్లాడుతూ బాలికల విద్యకోసం సావిత్రిబాయిపులె తన జీవితాన్ని సమర్పించారన్నారు. ఆధ్యాత్మికతను అలవరుచుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమన్నారు. ధర్మసాగర విద్యాసంస్థ కోశాధికారి డాక్టర్ డీవీ ధనరాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు వంటివాటిని యువత వీధులలో అనాగరికంగా చేసుకుంటున్నారని ఈ ధోరణి మారాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు పొందాలన్నారు. విద్య అన్ని సమస్యలకు దివ్యఔషధం వంటిదని, చక్కగా చదివి నైతిక విలువలతో ఉత్తమపౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థ కార్యదర్శి శాంతకుమార్, డైరెక్టర్ సురేశ్‌రెడ్డి, మనోహర్, డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేశ్‌రాజ్, మహిళాజాగృతి సంఘం కోశాధికారి మంజునాథ్, మునిలక్ష్మమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విద్యా తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రముఖులు

ఉత్సాహంగా క్రీడాపోటీలు

శిడ్లఘట్ట, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నెహ్రూ క్రీడామైదానంలో దసరా క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగాయి. యువజనులశాఖ, విద్యాశాఖ, తాలూకా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సంయుక్తంగా 2025-26 వార్షిక తాలూకాస్థాయి దసరా క్రీడాపోటీలను సోమవారం ప్రారంభమయ్యాయి. శిడ్లఘట్ట పట్టణం, తాలూకావ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి విద్యార్థులు అథ్లెటిక్స్‌లో పాల్గొన్నారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జాతీయ క్రీడాకారుడు జయంతి గ్రామ నారాయణస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఇదే తొలిసారి క్రీడాకారులకు ఆన్‌లైన్ నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. తాలూకా వ్యాయామ అధికారి దేవేంద్రప్ప మాట్లాడుతూ శిడ్లఘట్టలో క్రీడాపోటీలు ఏర్పాటుకావడం హర్షణీయమన్నారు. గత ఏడాది క్రీడాశాఖ నుంచి టీఏ, డీఏ, రవాణా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించిందన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ప్రకాశ్, కార్యదర్శి రవి, సీనియర్ క్రీడాకారుడు గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు



లాంగ్ జంప్ చేస్తూ..

సమాజంపై వాతావరణ మార్పుల ప్రభావం

» పీఈఎస్‌లో సదస్సు

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వాతావరణంలో మార్పులు సమాజంపై పెను ప్రభావం చూపుతున్నాయని సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని ప్రోక్లామ్ చీఫ్ సైంటిస్ట్ గగన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. పీఈఎస్ యూనివర్సిటీలో వాతావరణంలో మార్పులపై ఏర్పాటు చేసిన సదస్సులో పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గగన్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణంలో మార్పులతో వృత్తిజీవనం, వ్యవహారంలో మార్పులు, ఏఐ టెక్నాలజీ జీవవైవిధ్యంపై ప్రభావం చూపుతోందన్నారు. వాహనాలకు ఇంధనం అత్యధికంగా ఉపయోగిస్తున్నందున ప్రకృతిలో లభించడం, వాడకం ద్వారా కాలుష్యంకు ముప్పు అన్నారు. విద్యుత్‌చాలిత వాహనాలు ప్రయోజనకరమన్నారు. ప్యానెల్‌లో ఇండిపెండెంట్ రీసెర్చ్ అండ్ అడ్వైజర్ భార్గవిరావ్, ఈఎస్‌జీ లైజియస్ సగ్నిక్ దాస్, ఫ్లిప్‌కార్ట్ మార్కెటింగ్ ముఖ్యులు సగన్ అగర్వాల్, కార్బొనైజేషన్, వాతావరణ ప్రమాద సాంకేతిక నిపుణులు అంశికా శ్రీవాత్సవ్, టౌన్సెండ్ డైరెక్టర్ శృతి గంగూలితోపాటు పలువురు పాల్గొన్నారు. బ్రిలియా సీనియర్ డైరెక్టర్, గ్లోబల్ హెడ్ అభిషేక్‌రంజన్ మాట్లాడుతూ ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయం, విద్యుత్ వంటి విభాగాలలో మార్పులు అవసరమన్నారు. పీఈఎస్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జే సూర్యప్రసాద్, డీన్ డాక్టర్ శైలశ్రీ హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ప్రముఖులు

16 నుంచి టీటీడీ ఆలయంలో శ్రీవారి పవిత్రోత్సవం

బెంగళూరు, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): వయ్యాలి కావల్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు ఈనెల 16నుంచి 19వరకు నిర్వహిస్తున్నారు. 16న సాయంత్రం ఆచార్య వర్ణం, అంకురార్పణం, వేదారంభం నిర్వహిస్తారు. 17న ఉదయం 8.30 గంటలకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, 10.30గంటలకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. సాయంత్రం పవిత్ర ప్రతిష్ఠ కొనసాగనుంది. 18, 19 తేదీలలో నిరంతరంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఉత్సవాలలో పాల్గొనేవారు ముందుగా వెయ్యి రూపాయలు చెల్లించి టిక్కెట్ లను కొనుగోలు చేయవచ్చునని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు. శ్రీవారి భక్తులు పవిత్ర ఉత్సవాలలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉత్సవంలో పాల్గొని స్వామికృపకు పాత్రులు కావాలన్నారు.

సచివాలయాల్లో పనిచేయని ఫైబర్ నెట్

ఇబ్బంది పడుతున్న సిబ్బంది

మడకశిర రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రూ. లక్షల ప్రజాధనం వెచ్చింది గ్రామ సచివాలయాలకు ఫైబర్ నెట్ వర్క్ బాక్స్‌లు ఏర్పాటుచేశారు. వాటికి నెట్‌వర్క్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో సచివాలయాలో నెట్‌వర్క్ సమస్యతో సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలోని మడకశిర, రొళ్ల, గుడిబండ, అమరాపురం, అగళి మండలాల్లో 76 గ్రామ సచివాలయాలులో 511 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వైసీపీ పాలనలో ఎంతో ఆర్భాటంగా సచివాలయాలకు ఫైబర్ నెట్ వర్క్ కనెక్షన్లు ఇప్పించారు. అప్పట్లో సచివాలయ సిబ్బంది ఎంతో సంతోషం వ్యక్తంచేశారు. ఫైబర్ నెట్ వర్క్ ప్రతినిధులు కనెక్షన్లు ఇవ్వకుండా పూరిగా వదిలేశారు. దీంతో ఐదేళ్లుగా సచివాలయాల్లో నెట్ వర్క్ బాక్స్‌లు మూలనపడేశారు. అక్కడ పనిచేసే ఇబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సచివాలయాల్లో కులం, ఆదాయం, బియ్యంకార్డులు, పింఛన్ దరఖాస్తులు, భూముల రీసర్వే వంటి 193 వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు లేకపోవడంతో సచివాలయాల్లో పనిసేసే సిబ్బంది సెల్ ఫోన్ల నుంచి నెట్ కనెక్షన్ తీసుకుని పత్రాలను ప్రజలకు అందజేస్తున్నారు. ఇప్పటికై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని గ్రామ సచివాలయాలకు ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రజలు, సిబ్బంది కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీఓ సోనిబాయ్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామంటూ సమాధానమిచ్చారు.



హారేసముద్రం గ్రామ సచివాలయంలో మూలకు చేరిన ఫైబర్ నెట్ బాక్సు

తక్కువ పెట్టుబడి.. అధిక ఆదాయం

కందిపంటను సాగు చేస్తున్న రైతులు

మంచి దిగుబడితో వేల ఎకరాల్లో పంట



కళకళలాడుతున్న కందిపంట

రొద్దం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పెట్టుబడి తక్కువ.. దిగుబడి.. ఆదాయం ఎక్కువగా వస్తుండటంతో రైతులు ప్రస్తుతం కందిపంట సాగుపై దృష్టిపెడుతున్నారు. రొద్దం మండలంలోని 63 గ్రామాల్లో రైతులు దాదాపు 20 వేల ఎకరాల్లో కందిపంటను సాగుచేశారు. ఒక్కో రైతు 20 ఎకరాల నుంచి 350 ఎకరాల దాకా పంటను పెట్టారు. కొందరు తమ ప్రాంతంలోనే కాకుండా కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి అక్కడ కూడా కందిపంటను పెడుతున్నారు. డీఆర్ కొట్టాల గ్రామానికి చెందిన రైతు నగేష్‌నాయుడు ఒక్కడే 350 ఎకరాల్లో పంట సాగుచేశాడు. గత ఏడాది మంచి ఆదాయం రావడంతో కౌలుకు తీసుకుని మరీ సాగుచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రైతులు పోటీపడి మరీ కంది పంటను సాగు చేస్తున్నారు.

తక్కువ పెట్టుబడి

రైతులకు కంది పంట సాగుకు ఎకరానికి రూ.10వేలు మాత్రమే పెట్టుబడి ఖర్చవుతుంది. దీనికితోడు వ్యవసాయమంతా యంత్రాలతోనే చేస్తుండటంతో కూలీల అంతగా అవసరం లేకుండాపోతోంది. దీంతో కందిపంటసాగుకు రైతులు ఎగబడుతున్నారు. విత్తనం వేసిన నెలరోజులకు ట్రాక్టర్లతో గడ్డిని తొలగించేశారు. ప్రస్తుతం కందిపంట కళకళలాడుతూ కనిపిస్తోంది.

తగ్గిన మొక్కజొన్న, పత్తి, టమోటా, వరి సాగు

మొక్కజొన్న, పత్తి, టమోటా, వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఇందుకు కారణం కూలీలు దొరక్కపోవడమేనని రైతులు అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది కియ అనుబంధ పరిశ్రమ, మిల్లుల్లో పని చేస్తుండటంతో వ్యవసాయ పనులకు రావడంలేదని చెబుతున్నారు. కంది పంట తరువాత బోరుబావుల కింద మాత్రం మొక్కజొన్న పంటను రైతులు సాగు చేస్తున్నారు.

మిరప సాగు ఏదీ..?

రొద్దం మండలంలో మిరపసాగు ఎక్కువగా సాగయ్యేది. అయితే గత యేడాది మిరపపంట సాగుచేసిన రైతులకు ధరలు లేక నష్టాల్లోకి కూరుకుపోయారు. కొంతమంది అందినకాడికి అమ్ముకోగా మరికొంతమంది ఏసీ గదుల్లో పంటను నిల్వ ఉంచుకున్నారు. మడకశిర, పావగడ, బళ్లారి, చిత్రదుర్గం తదితర గ్రామాల్లో ఏసీ గోదాముల్లో పంటను నిల్వ చేసుకున్నారు. మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని మిరప రైతులు కోరుతున్నారు.

మెట్రో విస్తరణ పనులకు జిందాల్ స్టీల్

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నమ్మమెట్రో బెంగళూరు ప్రాజెక్టు పనులకు జిందాల్‌స్టీల్‌ను సమకూరుస్తున్నట్టు సంస్థ ఎండీ అభ్యుదయ జిందాల్ ప్రకటించారు. బెంగళూరులో బుధవారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో ప్రముఖ స్టెయిన్‌లెస్‌స్టీల్ తయారీ కంపెనీ జిందాల్ అన్నారు. దేశంలో తొలి నీటిలో నిర్మించిన వందే మెట్రో రైలు ప్రాజెక్టుకు సమకూర్చామన్నారు. ప్రస్తుతం మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు ప్రీమియం 301 ఎన్ అస్టెనిటిక్ స్టీల్‌ను సమకూరుస్తున్నామన్నారు. జిందాల్ ఇప్పటివరకు 1031 మెట్రిక్ టన్నుల స్టెయిన్‌లెస్ స్టీల్ సమకూర్చిందన్నారు. గ్లోబల్‌స్థాయిలో మెట్రో ప్రాజెక్టుతో సంబంధం కలిగి ఉన్నామన్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో 4092కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు చేశామన్నారు.

యలహంక వాసులకు అందుబాటులో ఎలక్ట్రిక్ వాహనాలు

బెంగళూరు, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): సింపిల్ ఎనర్జీ సంస్థ యలహంకలో ఎలక్ట్రికల్ వాహనాల షోరూంను లాంఛనంగా ప్రారంభించింది. సింపిల్ ఎనర్జీ, సింపిల్ వన్‌జెన్, 1.5, సింపిల్ 18 వాహనాలను విక్రయిస్తున్నట్టు సీఈఓ సుహాస్ రాజ్‌కుమార్ ప్రకటించారు. యలహంక ప్రాంతం నగరంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ప్రదేశమన్నారు. స్థానికులకు ఎలక్ట్రికల్ వాహనాలు అందుబాటులో ఉండాలనే షోరూంను తెరిచామన్నారు. సింపిల్ ఎనర్జీ దేశవ్యాప్తంగా 44 కేంద్రాలలో వాహనాలను విక్రయిస్తోందన్నారు. వచ్చే ఏడాదికి 150శాఖలకు విస్తరించి 200 సర్వీస్ సెంటర్లను ప్రారంభించదలిచామన్నారు.

యలహంక మాజీ కార్పొరేటర్ మృతి



సతీశ్ (ఫైల్)

బెంగళూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యలహంక మాజీ కార్పొరేటర్ ఎం సతీశ్ (54) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతిచెందారు. ఇటీవల కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్సలు పొందారు. యలహంకలో వివిధ పత్రికల ఏజెంట్‌గా సుదీర్ఘకాలం కొనసాగారు. యలహంక న్యూటౌన్ వార్డు కార్పొరేటర్‌గా బీజేపీ తరపున వ్యవహరించారు. సతీశ్ మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ తోపాటు బీజేపీ వర్గాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. బీజేపీ తాలూకా, జిల్లా విభాగాల ముఖ్యులు సతీశ్ మృతిపట్ల విషాదం వ్యక్తం చేశారు.

పట్టుగూళ్లు గరిష్ఠ ధర కిలో రూ.813



వివరాలు తెల్పుతున్న మార్కెట్ డిప్యూటీ డైరెక్టర్ ఉమేశ్

శిడ్లఘట్ట, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ పట్టుగూళ్ల మార్కెట్‌లో గరిష్ఠ ధర పలికింది. బుధవారం మార్కెట్‌లో కిలో రూ.813 పలికింది. హొసకోటె తాలూకా మారాసండల్లికి చెందిన రైతు కెంపణ్ణ మార్కెట్‌కు పట్టుగూళ్లు తెచ్చాడు. రీలర్ సయ్యద్ కేజీ రూ.813చొప్పున బిడ్‌గా వేశాడు. మార్కెట్ డిప్యూటి డైరెక్టర్ ఉమేశ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత ఇదే అత్యధిక ధర పలికిందన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌పై వైసీపీ నాయకుడి చిందులు

- రికార్డులు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేయాలని పట్టు
- ససేమిరా అన్న అధికారి

హిందూపురం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ సబ్‌రిజిస్ట్రార్‌పై పురం వైసీపీ నాయకుడు, అనుచరులు చిందులు వేశారు. బుధవారం సాయంత్రం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లిన వారు రూ.12కోట్ల విలువచేసే భూమిని ప్లాట్లుగా తీసుకొచ్చారు. వాటిని వెంటనే చేయాలని ఆదేశించారు. రికార్డులు చూడకుండా ఎలా చేస్తానని సబ్‌రిజిస్ట్రార్ అన్నారు. వారు రిజిస్ట్రేషన్‌కు పెట్టిన పత్రాల్లో కన్వర్షన్ సర్టిఫికెట్, అహుడా అనుమతి, ఆదాయపుపన్ను శాఖకు కట్టిన రిసిప్ట్‌లు లేవు. ఇవన్నీ ఉంటేనే రిజిష్టర్ చేస్తానని చెప్పారు. దీంతో వైసీపీ నాయకుడు రెచ్చిపోయి కొద్దిసేపు కార్యాలయంలో హంగామా చేశాడు. ఆఖరికి మరో సబ్‌రిజిస్ట్రార్ పీ. నంబరుతో రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పడంతో ఆ నాయకుడు వెళ్లిపోయాడు.

మౌలిక సదుపాయాలు కల్పించండి: జేడీఎస్

పావగడ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణ వ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ జేడీఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ ముఖ్య అధికారి జాఫర్ షరీఫ్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. పట్టణంలో అపరిశుభ్రత నెలకొని రోగాలు వ్యాపిస్తున్నాయన్నారు. పందులు, దోమల బెడదతో విషజ్వరాలు కూడా అధికమవుతున్నాయన్నారు. పట్టణాన్ని శుభ్రపరచాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేడీఎస్ అధ్యక్షుడు ఈరన్న, మణి, మహేష్, గడ్డం తిమ్మప్ప, గంగాధర్ నాయుడు, గోవిందబాబు తదితరులు వినతిపత్రం అందించారు.

'బాడుగలు పెంచాల్సిందే'

హిందూపురం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్పీజీటీ రోడ్డులో ఉన్న వక్ఫ్‌బోర్డు ఆస్తులకు సంబంధించి బాడుగలు పెంచాలని కమిటీ సభ్యులు నజీర్, అబ్దుల్ ఖాదర్ కోరారు. మంగళవారం కమిటీ సభ్యులతో సమావేశమైన గత పదేళ్లుగా జామియా మసీదు కమిటీ బాడుగలు పెంచలేదని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదేళ్ల నుంచి బాడుగలు పెంచలేదని, ప్రతి యేడాది పదిశాతం బాడుగను పెంచాల్సి ఉంటుందన్నారు. మార్కెట్ రేటుకు అనుగుణంగా బాడుగ చెల్లించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే లీజును రద్దు పరుస్తామన్నారు.

తాగునీటి బోరు వైరు చోరీ

గుడిబండ, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లురొప్పం గ్రామంలోని తాగునీటి బోరుకు అమర్చిన కేబుల్‌వైరు చోరీకి గురైనట్లు సర్పంచ్ లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామ సమీపంలోని తాగునీటి బోరుకు వేసిన కేబుల్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని సర్పంచ్ తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1626.06	1631.86
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	25,929	28,726
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	25,417	34,756
నీటి నిల్వ (టీఎంసీలు)	80.00	101.23

డిప్యూటీ కమిషనర్‌గా కవితా మన్నికేరి నియామకం



డిప్యూటీ కమిషనర్ కవితా మన్నికేరికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

హోస్పేట,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఐఏఎస్(2012 బ్యాచ్)కు చెందిన కవితా ఎస్ మన్నికేరిని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నియమించింది. స్థానిక డిప్యూటీ కమిషనర్ కార్యాయలంలో అధికారకంగా ఆమె బాధ్యతలు చేపట్టారు. జిల్లాకు ఆమె తొలి మహిళా డిప్యూటీ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్ ఎంఎస్ దివాకర్‌కు మరోస్థానంలో నియమించలేదు. ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్ పోస్టుకు కవితా మన్నికేరిని నియమించారు.

బిహార్ రైతు నిరసనలో బళ్లారి నాయకులు



బిహార్‌లో నిరసనలో పాల్గొన్న రైతు సంఘం నాయకుడు మాధవరెడ్డి

బళ్లారిరూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బళ్లారి రూరల్ నుంచి బీహార్‌లో జరుగుతున్న రైతు సమావేశానికి జిల్లా రైతు సంఘం నాయకులు హాజరయ్యారు. సమావేశంలో రైతు సంఘం రాజ్యాధ్యక్షుడు మాధవరెడ్డి అక్కడి రైతులకు మద్దతు తెలుపుతూ బిహార్ ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు రైతుల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు.

17న విశ్వకర్మ జయంతి

సిరుగుప్ప, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతిని 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మౌనేష్ ఆచారి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 17న 15వ విశ్వకర్మ జయంతి వేడుకలు, తాలుకా పరిపాలన బీసీ సంక్షేమ శాఖ, కాళికాకముటేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఆ రోజు గంగపూజలు, కాళికాదేవికి విశ్వకర్మలతో పూజా కార్యక్రమం, పంచామృతాభిషేకం, సహస్ర అర్చన, మహామంగళహారతి, ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమానికి తాలుకా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకోవాలి




గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యుడు రమేష్‌బాబు

సిరుగుప్ప, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి రమేష్ బాబు సూచించారు. తాలుకాలోని బుధవారం సిరిగేరి గ్రామ ప్రభుత్వాస్పత్రిని సందర్శించారు. అక్కడ వైద్యుల సిబ్బంది పనితీరును పరిశీలించారు. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణులు రక్తబలాన్ని పెంచుకోవాలన్నారు. బీపీ, షుగర్‌పై శ్రద్ధచూపాలన్నారు. ప్రభుత్వాస్పత్రి వైద్యులు అబ్దుల్లా, మహమ్మద్, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

విషజ్వరాలతో జనం విలవిల

- రోగులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు
- వైద్యపరీక్షల పేరుతో పేదల జేబులు గుల్ల



బళ్లారి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విషజ్వరాలు విజృంభించాయి. వ్యాధులతో జనం విలవిల్లాడుతున్నారు. జ్వరాలతో బాధపడుతున్న జనం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లకుండా ప్రైవేటు క్లినిక్‌లకు వెళ్లి పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం సరిగ్గా అందుతుందో లేదనే అపనమ్మకంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇక కొందరు ప్రైవేటు క్లినిక్స్ నిర్వాహకులు సీజన్‌లోనే సంపాదించుకోవాలి అనే రీతిలో రోగుల నుంచి అధిక మొత్తంలో వసూలుకు తెరలేపారు. బళ్లారి, విజయనగర జిల్లాల్లో వారం నుంచి వైరల్ ఫివర్స్(సీజనల్ వ్యాధులు) పెరిగాయి. చాలామందికి కాళ్ళు, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు, కాస్త జ్వరంగా కూడా ఉంటుంది. దీంతో రోగులు వైద్యం కోసం క్లినిక్‌లను ఆశ్రయిస్తున్నారు. డాక్టర్లు నాడిపట్టకుండానే కనీసం రోగుల బాధను అర్థం చేసుకోకుండానే నీకు పరీక్షలు చేయించాలని రక్తపరీక్ష, మూత్ర పరీక్షలు, డెంగీ, మలేరియా తదితర అన్ని పరీక్షలు చేయిస్తున్నారు. ఇందుకు సరాసరి రూ.1000 తీసుకుంటున్నారు. ఇక డాక్టర్ ఫీజు రూ.400. మందులు, ఇతర టానిక్స్‌కు రూ.1000 ఇలా ఒక్కొక్కరి నుంచి రూ.2500 నుంచి 5వేల వరకు వైద్య ఖర్చులు అవుతున్నాయి. తీరా చూస్తే అవి వైరల్ ఫీవర్ అని, ఏమీ కాదు అని రెండు మూడు రోజులు మాత్రలు వాడితే సరిపోతుందని చెప్పి పంపుతున్నారు. వాస్తవానికి వైద్యంపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో దగ్గు వచ్చినా డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ వైరల్ ఫీవర్స్ పెరిగాయి. ప్రభుత్వం తరుపున ప్రజాఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాయి. కానీ ప్రజల్లో అవగాహన లేని కారణంగా ప్రైవేటుకు వెళుతున్నారు. కొందరు డాక్టర్లు కూడా ప్రైవేటు క్లినిక్స్‌కు వెళ్లమని రోగులను ప్రోత్సహిస్తున్నారు. వైరల్ ఫివర్స్‌ను అదుపు చేయడానికి నగరపాలికె, పట్టణ, గ్రామ పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపడం లేదు. గ్రామాల్లో వైరల్ పివర్స్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన కల్పించడం లేదు. వైరల్ ఫీవర్స్ సోకి ప్రజలు ఇబ్బంది పడతున్నారు. బళ్లారి జిల్లాలో వారం నుంచి రోగుల సంఖ్య పెరిగింది. పీహెచ్‌సీలు, బీఐఎంఎస్ ఓపీలో రోగుల సంఖ్య పెరిగింది.

వైద్య కళాశాలల్లో ఎన్నారై కోటాను రద్దు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట ఏఐడీఎస్ఓ ఆందోళన



కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థులు

బళ్లారి సిటీ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అమలు చేస్తున్న 15శాతం ఎన్ఆర్ఐ కోటాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐడీఎస్ఓ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం డీసీ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి కార్యాలయ సిబ్బంది ద్వారా వైద్య విద్య మంత్రికి వినతిపత్రం అందించారు. ఏఐడీఎస్ఓ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం 2025-26 నుంచి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 15 శాతం ఎన్ఆర్ఐ కోటాను ప్రవేశపెట్టాలని నిర్ణయించిందని అన్నారు. ఈ నిర్ణయం వైద్య విద్యను కలలు కనే పేద విద్యార్థులకు నష్టం కలిగిస్తుందన్నారు. ఇప్పటికే అఖిల భారతకోటా కింద 15శాతం సీట్లు ఇస్తున్నారన్నారు. ఎన్ఆర్ఐ కోటాకు మరో 15 శాతం సీట్లు ఇస్తే 200మంది విద్యార్థుల బ్యాచ్‌లో రాష్ట్ర విద్యార్థులకు 140సీట్లు మాత్రమే మిగులుతాయన్నారు. ప్రభుత్వం వైద్యకళాశాలలు ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి స్థాపించారన్నారు. సంపన్న ఎన్నారై విద్యార్థులకు సీట్లు నిజర్వ్ చేయడం ద్వారా వైద్యులుగా సమాజానికి సేవ చేయాలనుకునే పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి వందలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులను దూరం చేస్తున్నారన్నారు. ఏఐడీఎస్ఓ జిల్లా కార్యదర్శి కంబలి మంజునాథ్ మాట్లాడుతూ కర్ణాటకలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 12,447 బోధనా పోస్టులు ఖాళీగా ఉన్న సమయంలో ప్రభుత్వం ఈ పోస్టులను భర్తీ చేయడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వనరుల సమీకరణ నెపంతో ధనవంతులకు సీట్లు అమ్మడం ద్వారా పేద ప్రతిభావంత విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రభుత్వ కళాశాలలను ప్రైవేట్ సంస్థల మాదిరిగా లాభదాయక కేంద్రాలుగా మార్చే ఈ ప్రమాదకరమైన చర్యను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతిభావంతులైన విద్యార్థులకు అవకాశాలు కల్పించడానికి 15శాతం ఎన్నారై కోటాను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.ఈరన్న, ఉపాధ్యక్షురాలు శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్టీ అధికారిపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నాం

- ఒక్కుట సంఘం నాయకులు



అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బళ్లారి రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నగరంలో బుధవారం ఉదయం అఖండ కర్ణాటక వాల్మీకి నాయకులు ఒక్కుట సంఘం ఆధ్వర్యంలో ఎస్టీ తాలుకా అధికారి గాదిలింగప్పపై వచ్చిన ఆరోపణలు ఖండిస్తున్నామని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమాధికారి గాదిలింగప్పపై దాఖలైన ఫిర్యాదును ఖండించాలని డిమాండ్ చేశారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ మహమ్మద్ జుబేరకు మనవిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ తాలుకా అధికారి గాదిలింగప్ప నిజాయితీపరుడని ఆయనపై పలువురు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఒక్కుట రాజ్యాధ్యక్షుడు జోళదరాసి తిమ్మప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీడీహళ్లి జనార్దన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఎస్.ముద్దమల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సత్యనారాయణ, అడ్వకేట్ జయరాం, అర్ధగిరి రామన్న, సిందిగేరి గోవిందప్ప, రూపనగుడి గోవిందు, వెంకటేష్ పీడీహళ్లి, ఎర్రగుడి గోపాల్ పాటు వాల్మీకి జిల్లా కుల బాంధవులు తాలుకా అధ్యక్షులు ఉపాధ్యక్షులు యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హాలభావిలో విజృంభిస్తున్న డెంగీ

- 300 మందికి పైగా పీడితులు
- ఆందోళనలో గ్రామ ప్రజలు
- ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు

రాయచూరు సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని లింగసుగూరు తాలూకా హాలభావి గ్రామంలో డెంగీ విజృంభించింది. 15 రోజుల్లో 300 మందికి పైగా డెంగీ బారినపడి తాలూకా ఆస్పత్రి, వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. బుధవారం హాలభావి గ్రామాన్ని సందర్శించిన



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్రామస్థులు



తహసీల్దార్ సత్యమ్మకు ఫిర్యాదు చేస్తున్న గ్రామ నాయకులు

తహసీల్దార్ సత్యమ్మ ముందు గ్రామస్థులు నిరసన తెలిపారు. గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయిందని, మురుగునీరు ఇళ్లముందు వచ్చి చేరుతున్నా స్వచ్ఛత గురించి పీడీఓ పట్టించుకోలేదని ఆమెకు ఫిర్యాదు చేశారు. 15 రోజులుగా రోగాలతో ఇబ్బందులు పడుతున్నామని, తాలూకా ఆరోగ్య అధికారి గ్రామాన్ని సందర్శించకపోగా సమాచారాన్ని జిల్లాస్థాయి అధికారులకు కూడా ఇవ్వలేదన్నారు. నెల రోజుల క్రితం గ్రామాన్ని సందర్శించిన అధికారులకు తాగునీరు కలుషితమవుతున్నట్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. మీరైనా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

కలెక్టర్‌గా నాగేంద్ర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



కలెక్టర్ నాగేంద్ర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారి

బళ్లారి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బళ్లారి కలెక్టర్‌గా నాగేంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు ఇక్కడ ఉన్న కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అసిస్టెంట్ కలెక్టర్ మహమ్మద్ జుబేరా ఇతర కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం బళ్లారి జిల్లాకు డీసీగా బాధ్యతలు చేపట్టిన ఆయన రూరల్ డ్రింకింగ్ వాటర్, అండ్ శానిటేషన్ విభాగంలో సెక్రెటేరియల్‌లో పనిచేశారు. ఇక్కడ పనిచేసి వెళ్లిన ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా వీఆర్‌లో ఉంచారు.

బయటపడ్డ మాంగనీస్ శాసనం



శాసనాన్ని చూపుతున్న పరిశోధకులు

హోస్పేట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బళ్లారి జిల్లా సండూర్ తాలూకాలోని నారిహళ్ల రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ఒడ్డున వెలసిన గంగి బసవేశ్వర ఆలయ ఆవరణలో మాంగనీస్ శాసనం మంగళవారం బయటపడింది. ఆలయంలో ఇద్దరు దేవుళ్లను ఆరాధిస్తున్నట్లు తెలిపే అరుదైన మాంగనీస్ శాసనాన్ని విజయనగర పరిశోధక బృందం గుర్తించింది. గంగి బసవేశ్వర ఆలయ ఆవరణలోని మాంగనీస్ శిలపై ఈ శాసనం చెక్కబడింది. శాసనం ఉత్తరముఖంగా ఉంది. ఎడమ వైపున సూర్యుని చిత్రాలు, కుడి వైపున చంద్రుడు, మధ్యలో శివలింగ ముఖంగా కుడి వైపున చంద్రుని వద్ద నక్షత్రం చెక్కబడింది. ఈ శాసనం కాలం ప్రస్తావించలేదు. లిపి, శైలి ఆధారంగా దుర్ముఖి సంవత్సరపు మార్గశిర కార్తీక ప్రస్తావనతో ఇది 10వ శతబ్దపు నాటి శాసనం అని అంటున్నారు. ఈ శాసనం భూమి నుంచి 10 అడగుల ఎత్తులో ఉంది. అక్షరాలు ఆరు పంక్తులతో 3 అడుగుల ఎత్తు, 3 అడుగుల వెడల్పుతో రాసినట్లు కన్నడ విశ్వవిద్యాలయంలోని సాహిత్య అధ్యయన విభాగం డాక్టర్ గోవింద తెలిపారు. పరిశోధకులు వీరభద్రగౌడ్, హెచ్ రవి, అర్చకులు ఎంఎస్ వీరయ్యస్వామి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ తిప్పేరుద్ర, నాగభూషణ్ పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరచిన విద్యార్థులతో పాఠశాల వ్యవస్థాపకుడు నాగేశ్వరరావు

కంప్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): శ్రీ విద్యాసాగర్ ఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థులు అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కార్యదర్శి నాగేశ్వర రావు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు, బహుమతులను పంపిణీ చేశారు. అబాకస్ శిక్షణ కేంద్రం, చిత్రదుర్గ ఆర్ట్ గెలాక్సీ ఎడ్యుకేషన్స్ ఇన్నోవేషన్ క్విక్ మైండ్ క్విక్ ఫైండ్ చొరవ గురించి ఆయన వివరించారు. విద్యార్థులకు నిబద్ధతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ శిక్షణ మా పాఠశాల అభివృద్ధికి సహాయపడుతుందని అన్నారు. విద్యార్థులు బాగా రాణించినట్లు అభినందించారు. అనేక విభాగాలలో అవార్డులు గెలుచుకున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల గణిత నైపుణ్యాల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. ఇటువంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి పి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సాయికిషోర్ పలేటి, ఉపాధ్యాయులు విద్యార్థులను మేనేజ్‌మెంట్ బోర్డు సభ్యులు అభినందించారు.

13న మైనార్టీ ఉపాధ్యాయులకు సన్మానం



మాట్లాడుతున్న అబ్దుల్ ఫైరోజ్

రాయచూరు సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మైనార్టీ విద్యసంస్థల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి 13వ తేదీన సన్మానిస్తున్నట్లు సహారా ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మొహ్మద్ అబ్దుల్ ఫైరోజ్ తెలిపారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న మైనార్టీ విద్యా సంస్థల్లో పనిచేసే వారిలో ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఇద్దరు హైస్కూల్ స్థాయిలో కన్నడ, ఇంగ్లీష్ మీడియంకు సంబంధించి ఒక్కొక్కరిని ఎంపిక చేశామన్నారు. మొత్తం 70 మంది ఉపాధ్యాయులకు నగరంలోని రంగమందిరంలో సన్మానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి హాజరవుతారన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర చిన్ననీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్.భోసరాజు, ఎమ్మెల్సీ వసంత్ కుమార్, జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

ఎస్‌డీఎంసీ కమిటీ ఏర్పాటు



ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్‌డీఎంసీ కమిటీ

రాయచూరు సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): తాలూకాలోని యరగేరా ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం సమావేశమైన విద్యార్థుల తల్లిదండ్రులు నూతన ఎస్‌డీఎంసీ కమిటీని ఏర్పాటు చేశారు. టీచర్ సత్యనారాయణ, హెడ్‌మాస్టర్ బసవరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దబ్బల తిమ్మప్పను ఎస్‌డీఎంసీ అధ్యక్షుడిగా మరో 8 మంది నరసమ్మ, నాగేశ్,రామయ్య, మహ్మద్ గౌస్,నాగవేణి, యల్లమ్మ, చిన్ని చదరక్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీచర్లు గిరీశ్, రెబెక్కా రాణి, శ్యామల, రాజేశ్వరి, రోసిలతో పాటు ఏపీఎంసీ డైరెక్టర్ నారాయణరావ్, పంచాయతీ ఉపాధ్యక్షుడు ఫరూక్‌హుసేన్, సభ్యులు విజయ్ కుమార్, దొడ్డ నరసింహ, సణ్ణ నరసింహ, గ్యారికేశ్ పాల్గొన్నారు.

హోసూరు జోన్

కృష్ణగిరి డ్యాంలో కుటుంబం ఆత్మహత్యాయత్నం

- ఇద్దరి మృతి, ఇద్దరిని రక్షించిన జాలర్లు

చెన్నై, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా కుప్పానికి చెందిన ఓ కుటుంబం కృష్ణగిరి సమీపంలో వున్న కేఆర్‌బీ డ్యాంలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇందులో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరిని స్థానిక జాలర్లు రక్షించి ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ ఘటన వివరాలిలా వున్నాయి... చిన్న స్లూయిస్ గేటు దగ్గరకు వచ్చిన ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి హఠాత్తుగా డ్యాంలోకి దూకారు. డ్యాం దిగువభాగంలో చేపలు పడుతున్న జాలర్లు గమనించి వారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నించగా, ఇద్దరు మహిళల్ని మాత్రమే రక్షించగలిగారు. వారిని కృష్ణగిరి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. సమాచారం అందుకున్న కృష్ణగిరి డ్యాం పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను వెలికి తీసి, పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన వారు కుప్పం కొత్తపేట జయప్రకాష్ రోడ్డుకు చెందిన శారదమ్మ (75), అల్లుడు లక్ష్మణమూర్తి (50), కుమార్తె జ్యోతి (45), మనవరాలు దీపిక (20)గా గుర్తించారు. ఇందులో శారదమ్మ, లక్ష్మణమూర్తి అక్కడికక్కడే మృతి చెందగా, జ్యోతి, దీపిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సమస్యల కారణంగా వీరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.



వర్షంలో వాహన సంచారం

నగరంలో వర్షం

హోసూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హోసూరు నగరంలో బుధవారం వర్షం కురిసింది. రోడ్లపై వర్షపునీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సరిహద్దులోని అత్తిబెలె టోల్‌గేట్ సమీపాన మురుగుకాలువలు శుభ్రం చేయకపోవడంతో వర్షపునీరు సజావుగా ప్రవహించలేదు. పైగా కొన్నిచోట్ల మురుగునీరు కూడా రోడ్లపైకి వచ్చింది. జూజువాడి సరస్సులో రసాయన వ్యర్థాలు కలుస్తున్నాయని వీటికి కూడా అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

కేసీసీ నగర్‌లో బస్సులు ఆపాలి

హోసూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హోసూరు నుంచి బాగలూరు వెళ్లే రోడ్డులో కేసీసీ నగర్‌కు వెళ్లే మార్గంలో బస్సులు ఆపాలని ప్రజలు కోరుతున్నారు. కృష్ణగిరి జిల్లా హోసూరు కార్పొరేషన్ పరిధిలోని కేసీసీనగర్, ఎళిల్‌నగర్, అన్బునగర్ తదితర ప్రాంతాలలో 5వేలకుపైగా కుటుంబాలు ఉన్నాయి. రోజువారీ పనులకోసం హోసూరుకు వెళ్లాల్సి ఉంటుంది. బాగలూరు రోడ్డులోని సమతువపురం బస్టాప్ నుంచి 3 కిలోమీటర్ల దూరంలోని హోసూరుకు వెళ్తారు. అదే విధంగా ఆ మార్గంలో వెళ్లే బస్సులు 11 కిలోమీటర్ల దూరంలోని బాగలూరుకు వెళ్తాయి. కేసీసీ నగర్ నుంచి సమతవపురం బస్టాప్‌కు సుమారు ఒక కిలోమీటరు దూరం ఉంది. కేసీసీనగర్‌లో బస్సులు అపాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కకు శస్త్ర చికిత్స

హోసూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హోసూరు కేసీసీనగర్ నివాసి ప్రసన్నకు చెందిన 11ఏళ్ల కుక్కకు హోసూరు వెటర్నరీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. కుక్క కిడ్నీలో రాళ్లు ఉన్నాయని గుర్తించి శస్త్ర చికిత్స చేసినట్టు వెటర్నరీ అసిస్టెంట్ ఎం సెంథిల్ తెలిపారు. కలైమణి, కమలేష్‌ల బృందం నేతృత్వంలో చికిత్సలు చేశారు. కిడ్నీ బ్లాడర్ నుంచి సుమారు 30మిమీ సైజు ఉన్న తొమ్మిదిరాళ్లను తొలగించినట్టు తెలిపారు. పెంపుడు జంతువులకు ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి సంకోచం లేకుండా తీసుకురావాలని అవసరమైన సలహా సూచనలు తీసుకోవాలన్నారు.



శస్త్రచికిత్స చేస్తున్న పశువైద్యుడు